# సంక్రాంతి పండుగ సందర్భంగా లింగాల గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం విజయవంతం సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి





**పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్)**

పాములపాడు మండలంలోని లింగాల గ్రామంలో సంక్రాంతి పండుగ చాల గొప్పగా ఘనముగా జరిపారు. అంతేకాకుండా సంక్రాంతి పండుగ సందర్భంగా లింగాల గ్రామంలో యూత్ ఆర్గనైజర్స్ యం.అశోక్ యం.శంకర్ అందరూ కలిసి అక్షయ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా లింగాల సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి మరియు దేశపోరటం తెలుగు దినపత్రిక సంస్థ యజమాని రమేష్ హాజరు అయ్యారు. ఎస్ఐ పీ. తిరుపాలు పాల్గొన్నారు. లింగాల యూత్ నవీన్ గౌడ్ బ్లేడ్ డొనేషన్ చేయడం జరిగినది.వారు మాట్లాడుతూ ఈరోజు రక్త దాన శిబిరం కార్యక్రమం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి ఇంట్లో సంక్రాంతి ప్రాముఖ్యత ప్రతి ఒక్కరి కుటుంబాల్లో కొత్త పండుగ రైతులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చే పండుగనే సంక్రాంతి. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ రక్త దాన శిబిరం కోసం ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో గర్భిణి స్త్రీలు కి కావచ్చు ఆపరేషన్ కు కావచ్చు, యాక్సిడెంట్స్ కావచ్చు ఎవరికైనా సరే అత్యవసరంగా ఉపయోగపడేది ఒక రక్తం. కాబట్టి మన వంతు సహాయం చేయాలి అనే ఆలోచనతో తరుపున మా లింగాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు అందరూ బాగుండాలని అక్షయ బ్లేడ్ బ్యాంక్ వారి తరుపున యూత్ అందరూ బ్లేడ్ డొనేషన్ చేయడం జరిగింది లింగాల సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ రక్త దాన శిబిరం చేయడం చాలా సంతోషమైన విషయం ఎవరైనా ఆపదలో ఉన్నారు అంటే మా లింగాల గ్రామంలో కూడా బ్లేడ్ డొనేషన్ చేయడం లో మా ఊరి యూత్ ని అభినందిస్తున్నాను అని తెలిపారు ఇలాంటి మంచి మంచి సేవలు చేయడం లో లింగాల గ్రామం ముందు ఉంటుంది అని సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి తెలిపారు. భారతదేశ ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి పండుగ రేగి పండ్లను పిల్లలపై పోస్తూ భోగిపండ్ల పండుగ,చేసుకుంటూ భోగభాగ్యాలతో, తులతూగాలని సంక్రాంతి ఉత్సవాలలో గంగిరెద్దుల కోలాహలంతో, రంగవల్లుల హరివిల్లులతో, పాల పొంగళ్లతో, హరిదాసుల కీర్తనలతో సరదాగా సంక్రాంతి జరుపుకుంటూన్నాం అన్నారు. కనుమ పండుగతో ఏడాది పొడవునా మన కష్టంలో పాలుపంచుకునే పశు సంపదను పూజిస్తూ కమ్మని అనుభూతితో కనుమ పండగ జరుపుకోవాలని అన్నారు. మీరు, మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. భోగి మంటల భోగ భాగ్యాలు ఈ విధంగా ఉంటాయన్నారు. రంగు రంగుల రంగవల్లులు, కనుల విందుగా గొబ్బెమ్మలు, హరిదాసుల భజన కీర్తనలు, కర కరలాడే చకినాల్ గారెలు, ఘుమ ఘుమలాడే పొగలు గక్కె పొంగళ్లు, పట్టు చీరెలు, పావడాలు, పరికిణీలు, పీ పీ మంటూ సన్నాయిలు, గంగిరెద్దులు గంట సవాళ్లు, డూ డూ డూ డూ బసవన్నలు, ఆకాశంలో రెప రెపలాడే పతంగులు, తియ్యగ తిని తియ్యగా మాట్లాడాలని అన్నారు. నువ్వులు శక్కరి దిని నూరేళ్ల బతుకు అంటూ మన పెద్ద మనుషుల చల్లని దీవెనెలు పిల్లల నోము, కొత్త కోడలు నోము అందరికీ ఉంటాయన్నారు. ఈ పండుగకు క్రికెట్ టోర్నమెంట్లు, కబడ్డీ, ఇతర ఆటల పోటీలు,కోడి పందేలు , పొట్టేళ్ల పోటీలు, ఎద్దుల పందాలు, కొలువుదీరిన బొమ్మల కొలువులు ఉంటాయన్నారు. వృషభ రాజముల పూజల కనుమ సంతోషాల సంక్రాంతి. తెచ్చెను ముదమున కొత్త క్రాంతి విరజిల్లాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, మీకూ, మీ కుటుంబ సభ్యులకు, మన భారత దేశ ప్రజలందరికీ పేరుపేరునా భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లోహోటల్ రమణమ్మ మైల అశోక్ మధన్, రమేష్, శివ పరమేష్, భార్గవి లింగస్వామి గౌడ్ బ్లేడ్ బ్యాంక్ వారు యాజమాన్యం కటారి ప్రతాప్ వారి బృందం పాల్గొన్నారు .

# దేశ ప్రజలందరికీ పేరుపేరునా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**తెలియజేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు**

**పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):**

:- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు, ఆయన సతీమణి టేకూరి.రేణుక, కుమారులు టేకూరి.కుందన్, టేకూరి.యువ, గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ లు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్ర,రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు, ఎంపీలకు, నాయకులకు, భారతదేశ ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మాట్లాడుతూ భోగి పండుగ రేగి పండ్లను పిల్లలపై పోస్తూ భోగిపండ్ల పండుగ చేసుకుంటూ భోగభాగ్యాలతో తులతూగాలని సంక్రాంతి ఉత్సవాలలో గంగిరెద్దుల కోలాహలంతో, రంగవల్లుల హరివిల్లులతో, పాల పొంగళ్లతో, హరిదాసుల కీర్తనలతో సరదాగా సంక్రాంతి జరుపుకుంటూన్నాం అన్నారు. కనుమ పండుగతో ఏడాది పొడవునా మన కష్టంలో పాలుపంచుకునే పశు సంపదను పూజిస్తూ కమ్మని అనుభూతితో కనుమ పండగ జరుపుకోవాలని అన్నారు. మీరు, మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. భోగి మంటల భోగ భాగ్యాలు ఈ విధంగా ఉంటాయన్నారు. రంగు రంగుల రంగవల్లులు, కనుల విందుగా గొబ్బెమ్మలు, హరిదాసుల భజన కీర్తనలు, కర కరలాడే చకినాల్ గారెలు, ఘుమ ఘుమలాడే పొగలు గక్కె పొంగళ్లు, పట్టు చీరెలు, పావడాలు, పరికిణీలు, పీ పీ మంటూ సన్నాయిలు, గంగిరెద్దులు గంట సవాళ్లు, డూ డూ డూ డూ బసవన్నలు, ఆకాశంలో రెప రెపలాడే పతంగులు, తియ్యగ తిని తియ్యగా మాట్లాడాలని అన్నారు. నువ్వులు శక్కరి దిని నూరేళ్ల బతుకు అంటూ మన పెద్ద మనుషుల చల్లని దీవెనెలు పిల్లల నోము, కొత్త కోడలు నోము అందరికీ ఉంటాయన్నారు. ఈ పండుగకు క్రికెట్ టోర్నమెంట్లు, కబడ్డీ, ఇతర ఆటల పోటీలు,కోడి పందేలు , పొట్టేళ్ల పోటీలు, ఎద్దుల పందాలు, కొలువుదీరిన బొమ్మల కొలువులు ఉంటాయన్నారు. వృషభ రాజముల పూజల కనుమ సంతోషాల సంక్రాంతి. తెచ్చెను ముదమున కొత్త క్రాంతి విరజిల్లాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, మీకూ, మీ కుటుంబ సభ్యులకు, మన భారత దేశ ప్రజలందరికీ పేరుపేరునా భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.




# రూరల్ వైసిపి ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు భోగి మంటల్లో 'ప్రైవేటీకరణ' జీవోలు

**రాజమహేంద్రవరం జిల్లా, ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):**



వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హిందూపూర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వినోద్ లు వినూత్న తరహాలో నిరసన తెలిపారు. తెలుగువారి తొలి పండుగ అయిన సంక్రాంతికి ముందుగా వచ్చే భోగి పర్వదినం పురస్కరించుకొని స్థానిక బాలాజీ పేట సెంటర్లో బుధవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, పార్లమెంటరీ నియోజకవర్గ రాష్ట్ర కార్యదర్శి గొందేసి శ్రీనివాసుల రెడ్డి నేతృత్వం లో జరిగిన ఈ వేడుకలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రైవేటీకరణకు సంబంధించిన జీవో ప్రతులను భోగి మంటలలో వేసి దహనం చేశారు. ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయ ఇలా అన్ని రంగాలలోనూ కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి శ్రీనివాస్, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, హౌసింగ్ ప్రాజెక్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, నాయకులు నక్క రాజబాబు,ఆచంట కళ్యాణ్, మద్దాల అను, బొంత శ్రీహరి, నక్క శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భరత్ రామ్ ఇంట ఘనంగా భోగి వేడుకలు

**రాజమహేంద్రవరం జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు(శుభోదయం న్యూస్):**



సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మాజీ ఎంపీ భరత్ రామ్ నివాసం వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్లవారుజామునే భోగి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి భోగిమంటలను వెలిగించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఓఎన్జీసీ కార్యాలయం సమీపంలోని లఫ్లోరా అపార్ట్మెంట్ వద్ద జరిగిన ఈ భోగి సంబరాల్లో సంప్రదాయ దుస్తులలో పండుగ ప్రత్యేక శోభను సంతరించుకుంది.కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎంపీ భరత్ కి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ప్రైవేటీకరణ పత్రాలను భోగి మంటలలో వేసి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసన గా వేయడం జరిగింది.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను ఐక్యత, ఆనందాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రాలయం మండలంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):**



మంత్రాలయం, జనవరి 14: క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తాయని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 52బసాపురం గ్రామంలో రాంపురం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను బుధవారం భీమారెడ్డి ప్రారంభించారు. ఆర్గనైజర్లు నాగరాజు, కురువ నాగరాజు ఆధ్వర్యంలో క్రీడాకారులు భీమారెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి కొంతసేపు బ్యాటింగ్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఎలాంటి గొడవలు లేకుండా సోదర భావంతో పోటీల్లో పాల్గొనాలని భీమారెడ్డి సూచించారు.

## ఫుట్ పాత్ లపై ఉన్న దుకాణాల తొలగింపు

**మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):**



మంత్రాలయం మండల పరిధిలోగల ఫుట్ పాత్ లపై నిర్వహిస్తున్న దుకాణాలను ఎస్సై మల్లికార్జున పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించారు. మంత్రాలయం సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న ఫుట్ పాత్ లపై అక్రమంగా దుకాణాలు పెట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, ఇలా నిర్వహించడం వలన దర్శనానికి భారీగా తరలివచ్చే భక్తులకు ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే వాటిని తొలగించినట్టు ఆయన వివరించారు. ఫుట్ పాత్ లపై అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని ఇకముందు అలా చేస్తే వారిపై కేసులు వేస్తామని ఎస్సై మల్లికార్జున పేర్కొన్నారు.

## పండుగ రోజు పేలిన గ్యాస్ సిలిండర్ : కాలి బూడిదైన గుడిసెలు

**నెల్లూరు జిల్లా స్టేట్ బ్యూరో కృష్ణమోహన్ సైదాపురశీ(శుభోదయం న్యూస్):**



పండుగ రోజున గ్యాస్ సిలిండర్ పేలి 7 ఇల్లు కాలి బూడిదైన సంఘటన నెల్లూరు జిల్లా సైదాపురం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో బుధవారం నాడు చోటు చేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల మేరకు ఉదయం 11 గంటల ప్రాంతంలో సైదాపురం మండల పరిధిలోగల ఊటుకూరు గ్రామంలోని మిక్స్ కాలనీలోని ఓ పూరి గుడిసెలో, అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక్కసారిగా నిప్పంటుకుంది. ఆ మంటలు కాస్త పక్కనే ఉన్నటువంటి మిగతా ఇళ్లకు కూడా వ్యాపించి అవి కూడా పూర్తిగా దగ్ధమయ్యాయని అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు. మొత్తంగా ఏడు ఇల్లు వరకు ఖాళీ బూడిద అయ్యాయని దీంతో మూడు లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఇందులో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అదేవిధంగా ఎవ్వరికి ఎటువంటి గాయాలు కూడా కాలేదని వారు తెలిపారు. దీంతో ఆ కాలనీలోని ఏడు కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు వివరించారు.

# రాజమహేంద్రి కళాశాలల ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు





రాజమహేంద్రవరం జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు (శుభోదయం న్యూస్):

రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థినిలతో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి..సంప్రదాయ దుస్తులతో హాజరైన విద్యార్థులు బుధవారం ఉదయం భోగి మంటలు వేసి గంగిరెద్దులు,హరిదాసులు, రంగవల్లులు,ఎడ్లబండితో సందడి చేశారు.కోలాటం ఆడి అలరించారు. కళాశాలల చైర్మన్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్ని కృష్ణ, నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. మన ఆచార సాంప్రదాయాలు కనుమరుగుతున్న ప్రస్తుత తరుణంలో సంక్రాంతి సంబరాలను జరుపుకోవడం మనందరికీ ఒక గర్వకారణం అన్నారు. భవిష్యత్ తరాల వారికి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలు యొక్క విశిష్టతలను తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా తమ కళాశాల విద్యార్థులతో అద్భుతంగా సంక్రాంతి సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలను నిర్వహించడంతో అందరూ ఆనందంతో ఉబితబ్బియ్యారన్నారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అతిధుల చేతుల మీదగా బహుమతులను అందజేశారు.

# రాంపురం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు సర్వం సిద్ధం

మంత్రాలయం, మండలం రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):

మంత్రాలయం మండలంలోని రాంపురం గ్రామంలో తుంగభద్రా నది తీరంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా రథోత్సవం సందర్భంగా జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైస్సార్సీపీ నేతలు వై. ప్రదీప్ రెడ్డి, వై. ధరణి రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. జనవరి 16వ తేదీ శుక్రవారం మహా రథోత్సవం నిర్వహించనున్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో హాజరై పాల్గొననున్నారు. ఆలయ చరిత్ర శ్రీరాముడు



అరణ్యవాసంలో తుంగభద్రా నది తీరంలో సైకత లింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారని ఆనవాయితీ. ఆ లింగమే శ్రీ రామలింగేశ్వరుడిగా ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా కనుమ రోజున జాతర, మహా రథోత్సవం ఘనంగా జరుగుతుంది.

వై. సీతారామిరెడ్డి, వై. బాలనాగిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు మాట్లాడుతూ, "శ్రీ రామలింగేశ్వర స్వామి మా ఊరి దైవం. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాన్ని రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించాం. భక్తులకు ప్రత్యేక భోజన



వసతి ఏర్పాటు చేస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. అందరూ తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలి" అని ఆహ్వానించారు.

# తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు , పాటకచేరిలు





ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):

సంక్రాంతి సంబరాల్లో భాగంగా యర్రగొండపాలెం నియోజక వర్గస్దాయిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు పాటకచేరి కార్యక్రమాలను యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధానా బస్టాండ్ సెంటర్ స్టేట్ భ్యాంక్ దగ్గర బుదవారం నిర్వహించారు ఈ కార్యక్రమాలను నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు , ఐదు బహుమతులు గల ఈ పోటీలలో 200 కు పైగా మహిళలు పాల్గొన్నారని నిర్వకులు తెలిపారు మొత్తంగా ఈ పోటీలకు ఐదు నగదు బహుమతులు ప్రకటించారు మొదటి బహుమతి రూ25 వేలు మొదలు 5 వ బహుమతి 5000 గా ప్రకటించారు , స్టేట్ బ్యాంక్ వీధి మహిళలలో కిక్కిరిసింది గ్రామంలోకి రాకపోకలు సాగించే ప్రధాన రహదారి కావాడంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది చేకూరింది. ఈ పోటీలల పాల్గొన్న 200 మంది మహిళలలో విజేతలుగా నిలిచిన ఐదుగురు మహిళలకు ఐదు బహుమతులుగా రూ .75టటట నగదు పురష్కారం అందజేసారు...ఈ కార్యాక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి పార్టీ నాయకులు పేరం రమణరెడ్డి , కాపు నాయకులు తోటా మహేశ్ నాయుడు , జిల్లా యువత నాయకులు వేగినాటి శ్రీనీవాస్ అర్యవైశ్య అధ్యక్షులు కొత్తమాసు సుబ్రమణ్యం మండల నాయకులు మాగులూరి వెంకటేశ్వర్లు నాగరాజు చలమయ్య తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వముపై ఇరుసుక పడ్డ రోజా

ఎర్రగొండపాలెం మండల్, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):

ఎర్రగొండపాలెం జాతీయస్దాయిలో జరుగుతున్నా ఎడ్లపందేల సందర్బంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిధులుగా వచ్చిన రోజా కూటమి ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు , ఈవియం లతో గెలిచిన మీరు వాపుపును బలుపని బ్రమపడుతున్నారని ఆ బలుపు ఎంతో కాలంఉండదని తెలుసుకోలేక పోతున్నారని అన్నారు.. యర్రగొండపాలెం పట్టణంలో జరుగుతున్నా ఎడ్లపందేలను తిలకించడం కోసం చిన్న పెద్ద కదలిరావాడం తో తిరునాళ్ళ జాతరల కళ కళ లాడుతూ ఆపరిసరాలు మారిపోయాయి , యర్రగొండపాలెం పట్టణం దాపులోని పుల్లలచెరువు సెంటర్ మిల్లంపల్లి ఇలాఖాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్దాయి ఎడ్లపందేలను చూడడానికి వచ్చిన జనంతో పుల్లలచెరువు సెంటర్ మొదలుకొని ఎడ్లపందేలు జరిగే ప్రాంగణం 2 కి.మి మేరా రహదారి కిక్కిరిసి ట్రాఫిక్ జామ్ తో జనం అల్లాడి పోయారు ఎక్కడిక్కడ మోటారు వాహనాలు ,కార్లు ఆ ట్రాఫిక్ లో ఇరుక్కుని గంటల తరబడి ఆగిపోవాడం జనం ఇబ్బందికి లోనయ్యారు ఎడ్లపందేల ప్రదర్శనకు ముఖ్యఅతిధులు గా రాష్ట్రస్దాయి నాయకులు హిందూపురం మాజీ యంపీ గోరంట్ల మాదవ్ ధర్మంవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ,సాకే శైలాజానాద్ అద్దంకి ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కూమార్ ఐటివింగ్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి పాల్గోన్నారు.



## గొట్టిపూడి,కొండరాజుపల్లి వాసులకు చికెన్, కోడిగుడ్లు పంపిణీ కలగుంట.భరత్ రెడ్డి

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



ప్రతి సంవత్సరం లాగే భోగి పండుగ సందర్భంగా గొట్టిపూడి ,కొండ్రాజుపల్లి ఎస్టీ కాలనీ వాసులకు చికెన్ ,గుడ్లను కలవగుంట.భరత్ రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేసిన భరత యువసేన సభ్యులు..పేదలు కూడా భోగి పండుగ ఘనంగా జరుపుకోవాలని ప్రతి సంవత్సరం భరత్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలు,కోట చంద్రశేఖర్,నాగరాజు,కుమార్ రాజా(కెనడా),పవన్ (మలేషియా),మురళి యాదవ్,నెల్లూరి పవన్,శివకుమార్ చౌదరి,బాలాజీ,ప్రకాష్ (యూఎస్ఏ),వెంకట్ (ఆస్ట్రేలియా),చైతన్య (యూఎస్ఏ)బాలు, చందు,ఉదయ్ (సింగపూర్), ప్రభాకర్, మల్లికార్జున్, భరత్ అన్న యువసేన తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా అధికారులు, టీడీపీ నాయకులు

నెల్లూరు జిల్లా , స్టేట్ బ్యూరో కృష్ణమోహన్(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా సైదాపురం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 7 ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో, గిరిజనులకు నిలువ నీడ లేకుండా రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సైదాపురం మండల తాసిల్దార్ సుభద్ర మరియు టిడిపి నాయకులు కలసి గిరిజనులకు బియ్యం పప్పులు,దుప్పట్లు,చాపలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుభద్ర మాట్లాడుతూ అనుకోకుండా జరిగిన ఈ సంఘటన ద్వారా గిరిజనులు వారి వారి సర్వస్వాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. ఇందులో ఏడు ఇల్లు కాలిపోయి సర్వస్వం పోగొట్టుకోవడం జరిగిందన్నారు ఈ నేపద్యంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులతో కలిసి ఇల్లు కాలి రోడ్డున పడ్డ గిరిజనులకు, బియ్యం పప్పు ధాన్యాలు,పలు రకాల సరుకులు అదేవిధంగా దుప్పట్లు, చాపలు, అందజేశామన్నారు వీరందరికీ త్వరలోనే ప్రభుత్వ నుంచి ఇల్లు కట్టుకునేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు గ్రామ టిడిపి నాయకులు,గ్రామ వీఆర్వో,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట శిబిరాలు ఏర్పాటు చేసినమార్కెట్ యార్డు వైస్ చైర్మన్

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండల, దాచవరం (శుభోదయం న్యూస్):



వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో పేకాట శిబిరాలు ఏర్పాటు చేశారుకంచికచర్ల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తోట రవి ఇక్కడ పేకాట శిబిరాలు ఏర్పాటు చేయడం గమనార్హం. పదవి వచ్చింది రైతులకు న్యాయం చేయడం కోసమా లేక అతని అక్రమంగా పేకాట శిబిరాలు ఏర్పాటు చేయడానికి అంటున్న ప్రజలు..పేకాట శిబిరంలో నిర్వహించడానికి పదవి ఇచ్చారా. అని వాపోయారు పదవి ఉందని వీరులపాడు పోలీసులు కూడా అంటూ వైపు చూడని పరిస్థితి ఇక్కడ

## అర్ధరాత్రి రక్తదానం చేసిన రక్త దాతలు

గుంతకల్లు ,ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ పిలుపుమేరకు అర్ధరాత్రి రక్త దాతలు గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు ఓ నిండు గర్భిణి కి ప్రాణం పోశారు వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని స్వప్న ఆసుపత్రిలో కృష్ణవేణి మహిళా కు ఏ బి పాజిటివ్ రక్తం అవసరం కాక 11 మంది రక్తదాతలు అర్ధరాత్రి గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు ఈ సందర్భంగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపాడు

